# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.8/2024

తేది. 25-06-2024

## కృతజ్ఞతలు

డియర్ కామ్రేడ్స్,

తేది. 19-06-2024 న సర్కిల్ యూనియన్ ఆవరణలో సర్కిల్ కార్యవర్గ సమావేశము కా॥ వి.కె. ముత్తు, కా॥ రంగనాయకులు, కా॥ బి. నరసింహ మరియు కా॥ ఎ. సత్యనారాయణ గార్ల జాయింట్ అధ్యక్షతన జరిగినది. ముందుగా ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ శ్రీహరి, కా॥ జగన్నాథరెడ్డి గార్లు ఆవిష్కరించారు. ఆ తరువాత కా॥ మల్లిశెట్టి గారి సంతాప సభ జరిగింది. వారు తేది. 04-06-2024 న విజయవాడలో 86 సం॥ల వయస్సులో మరణించారు. ఒక ఆదిలాబాద్ జిల్లా మినహాయించి అన్ని జిల్లాల నుండి కామ్రేడ్‌లు హాజరైనారు. వారిలో కా॥ రమణా రావు గారు మరియు కా॥ సురేశ్ సి.ఎస్. (స్నేహ) గార్లు హాజరై కా॥ మల్లిశెట్టి గారికి నివాళులు అర్పించారు. తరువాత జరిగిన సభలో (3 గంటలు) వచ్చిన వారిలో చాలా మంది మల్లి శెట్టి గారు యూనియన్‌కు,లైన్ స్టాఫ్ కార్మికులకు చేసిన సేవలు గుర్తి చేస్తు వారికి ఘన నివాళులు అర్పించారు. సమయము తక్కువ యుండుటచే కొందరిని మాట్లాడించడము వీలుపడలేదు క్షమించాలి.

ఈ సమావేశము జరుపుటకు ఈ క్రింది కామ్రేడ్‌లు ఆర్థిక సహాయము చేశారు. కా॥ బి. నరసింగరావు, కా॥ మహేందర్, కా॥ ప్రకాశము (కరీంనగర్), కా॥ జి. మహేందర్ రెడ్డి (వరంగల్), కా॥ సంజీవ, కా॥ సంజీవరెడ్డి, కా॥ నరసింహ (నల్లగొండ) మరియు కా॥ పి. రమేష్, కా॥ పి. సాల్మన్ రాజు, (హైదరాబాద్) వీరందరికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది. అదే విధంగా కొందరు ప్రత్యక్షంగా అచ్చట యుండి తమ వంతు సహాయము చేశారు. వారు కా॥ వేణు గోపాలకృష్ణ, కా॥ నాగరాజు, కా॥ కిషన్, కా॥ లక్ష్మయ్య, కా॥ సాధిక్ మియా, కా॥ శ్రీనివాస్ గార్లు వారందరికి విప్లవాభి వందనములు.

ఆ తరువాత సర్కిల్ కార్యవర్గ సమావేశము పై తెల్పిన వారి అధ్యక్షతన జరిగినది. ఎందుకంటే మన రాష్ట్ర అధ్యక్షులు, కా॥ బి. సునీతా గారు తన స్వంత పనిపై అమెరికా వెళ్ళినారు. ముఖ్యంగా సర్కిల్ యూనియన్ ఆవరణలో జరుగుతున్న సమావేశములకు కా॥ టి. దుర్గారావు ఎ.సి.ఎస్. గారు ఫ్లెక్సీలు & ఫోటోలు సమకూర్చుటలో సహకరించినారు, వారికి ధన్యవాదములు. సర్కిల్ కార్యదర్శి అన్ని విషయాలు (సర్కిల్, ఆల్ ఇండియా) సమావేశములో తెలిపేశారు. కాని దురదృష్టవశాత్తు టెలికం హౌస్ డెవలప్‌మెంట్ పై ఏకాభిప్రాయము రాని కారణముగా ఆ విషయాన్ని రాబోయే సర్కిల్ సమావేశముల తర్వాత తదుపరి చర్చలు వచ్చే కార్యవర్గము తీసుకుంటుందని తెలియచేస్తూ, కా॥ ముత్తు గారి వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.

2) పెరిగిన 1.4% ఐ.డి.ఎ.పై కార్పోరేటు ఆఫీసు తేది. 21-06-2024 న ఆర్డర్లు ఇచ్చినారు.

3) ఎటి.టి. నుండి టి.టి., టి.టి. నుండి జె.ఇ., జె.ఇ.(టి) నుండి జె.టి.ఒ. పరీక్షల గూర్చి తేది. 25-01-2024 న నోటిఫికేషన్ వచ్చింది. పరీక్షల గూర్చి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తేది. 20-06-2024 నుండి మొదలైంది. విండో ఓపెన్ అయ్యిందని తెలిసింది, మార్పులు చేర్పులు తేది.22-07-2024 నుండి 26-07-2024 లో చేసుకోవచ్చని తేది. 19-06-2024 న కార్పోరేటు ఆఫీసు తెలియజేసింది. పరీక్షల తేదీ తరువాత తెలియచేస్తారు.

తెలంగాణలో వేకెన్సీల వివరాలు ఇలా ఉన్నాయి గుర్తించాలి.

**(1) ఎ.టి.టి. నుండి టి.టి. వెకెన్సీ ఇయర్ 2022 ఖాళీలు మొత్తం : 8, ఒ.సి.:5, ఎస్సీ:0, ఎస్టీ: 3, వాటిలో సంగారెడ్డి ఒ.సి.:1, ఖమ్మం ఒ.సి.:1, హైదరాబాద్ ఒ.సి.:3, ఎస్సీ:0, ఎస్టీ: 3, పి.హెచ్.డి.:1, 2023 సం॥నికి సంబంధించిన ఖాళీలు తెలియగానే తెలియచేస్తాము.**

**(2) టి.టి. నుండి జె.ఇ.(టి) వెకెన్సీ ఇయర్ 2023 మొత్తం ఖాళీలు : 26, ఒ.సి.:18, ఎస్సీ: 3, ఎస్టీ: 5, పి.హెచ్.డి.:3,**

**(3) జె.ఇ.(టి) నుండి జె.టి.ఒ. వెకెన్సీ ఇయర్ 2023 మొత్తం ఖాళీలు: 8, ఒ.సి.: 3, ఎస్సీ: 4, ఎస్టీ: 1, పి.హెచ్.డి.: 1.**

భవదీయుడు

(ఎ. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.